


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

15 జనవరి 2026 పేజీలు : 08



## మా ఊరికి..
# సంక్రాంతి పండగొచ్చింది



నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :

సంక్రాంతి అనగా నూతన క్రాంతి. సాధారణంగా పండగలు అన్నీ తిథిని బట్టే వస్తాయి. కానీ తిథితో ఎలాంటి సంబంధం లేకుండా సౌరమానం ప్రకారం వచ్చే పండుగ సంక్రాంతి. అలాగే సంక్రాంతి పండుగ మరో విశిష్టత ఏమిటంటే. సాధారణంగా మన పండగలు బాగా గమనిస్తే ఆధ్యాత్మికం, కుటుంబం, సామాజికం ఇలా మూడూ అంశాలు ఇమిడి ఉంటాయి. కానీ సంక్రాంతికి మాత్రం కుటుంబ ప్రాధాన్యతే ప్రప్రథమం. తర్వాతే మిగిలినవి. మన సంస్కృతి సంప్రదాయాలకు కీలకమైన కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తూ ఇంటిల్లిపాదినీ ఏకం చేసే పండగ సంక్రాంతి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారు. అయితే ఈ సంక్రమణాన్నే

-మిగతా 2లో








## చినబాబుకు పదోన్నతి



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ. నందన్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇనమాల చినబాబుకు సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన చినబాబుకు పలువురు ఉద్యోగులు అభినందనలు తెలిపారు.




















# మైపాడు గేట్ వద్ద తెప్పోత్సవ ఏర్పాట్లపై మంత్రి సమీక్ష

- తొక్కిసలాటకు తావు లేకుండా పకడ్బందీ చర్యలకు ఆదేశం
- రూ.లక్షకు పైగా భక్తులు తరలివచ్చే అవకాశం
- ఘాట్ వద్ద భద్రత, సౌకర్యాలపై మంత్రి దృష్టి
- భక్తులకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ వద్ద కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి వార్షిక తెప్పోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగురు నారాయణ బుధవారం పరి శీలించారు. ఈ సందర్భంగా పెన్నానది వద్ద ఉన్న ఘాట్‌ను, భక్తుల రాకపోకలకు ఉద్దేశించిన మార్గాలను అధికారులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కీలక అంశాలను వెల్లడించారు. ప్రతి ఏటా మైపాడు గేట్ సెంటర్లో తెప్పోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని, ఈ ఏడాది సుమారు లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎక్కడా తొక్కిసలాట జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా పరంగా ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. 2014లో తాను మంత్రిగా ఉన్న కాలంలోనే భక్తుల సౌకర్యార్థం ఇక్కడ ఘాట్ ఏర్పాటు చేశామని గుర్తు చేస్తూ, పెన్నానదిలో స్వామి అమ్మ వార్ల జలవిహారాన్ని భక్తులు ప్రశాంతంగా వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉత్సవ సమయంలో మైపాడు గేట్ సెంటర్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. భక్తులందరూ స్వామివారి కృపకు పాత్రులు కావాలని, ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి నారాయణ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్, ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్డీవో అనూష, డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## దోమల జోరుతో..
# అల్లాడుతున్న ప్రజలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలో దోమలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నా రు. నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో దోమల జోరు ఎక్కువగా ఉంది. దోమల ఉత్పత్తి ఎక్కువై వాటివల్ల ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా మురికి వాడల్లో వీటి జోరు ఎక్కువగా ఉంది. నగరంలో పారి శుద్ధ్యం అంతంత మాత్రంగా ఉండడంతో దోమల జోరు ఎక్కువైంది. సైడ్ కాలవల్లో పూడికలు తీయక పోవడంతో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. సాయంత్రం అయిందంటే దోమలతో ప్రజలు పడే అవస్థలు వర్ణాతీ తం. నగర పాలక సంస్థ శానిటరీ అధికారులు దోమల నివారణ చర్యలు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. నెల్లూరు రూరల్ పరిధిలోని ప్రగతి నగర్, లేక్యూ కాలనీ, జడ్పీ కాలనీ, వెంగళరావు నగర్, వేదాయపాళెం, నీలగిరి సంఘం, బివి నగర్, మాగుంట లేఅవుట్,నగరంలోని మూలాపేట, చిన్న బజార్, పెద్ద బజార్, కోటమిట్ట, మన్సూర్ నగర్, సంతపేట, రైల్వే ఫీడర్ రోడ్డు పలు ప్రాంతాల్లో దోమల జోరు ఎక్కువగా ఉంది. అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టకపోవడంతో వీటి ఉత్పత్తి అధికమై ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి ఏర్పడింది. దోమల నివారణకు దోమలు చంపే బ్యాట్లు, కాయిల్స్ ఉపయోగించ వలసిన పరిస్థితి ఏర్పడింది. రాత్రిపూట దోమలతో ప్రజలకు కంటిమీద కునుకు లేని పరిస్థితి ఏర్పడింది. పారిశుద్ధ్యం పూర్తిస్థాయిలో మెరుగు పడకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. చాలా వీధుల్లో పిచ్చి మొక్కలు పెరిగిపోయి వాటి వల్ల, సైడ్ కాలవల్లో మురుగు వల్ల దోమల జోరు గా ఉంది. అదేవిధంగా నగరం లో ఉన్న ఖాళీ స్థలాలు నిరుపయోగంగా వదిలివేయడంతో దోమల జోరు ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉంది. సైడ్ కాలవల్లో ఆయిల్ వేయకపోవడంతో దోమల జోరు నగరం లో ఎక్కువగా ఉంది. ఇకనైనా అధికారులు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న దోమలపై దోమల నివారణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# గ్యాస్ సిలిండర్ పేలి 8 పూరిళ్లు దగ్ధం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం ఊటుకూరు గ్రామ పంచాయతీ మిక్స్ కాలనీలో సంక్రాంతి పండుగ దినం హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ పేలి దారుణం చోటుచేసుకుంది. నక్క ఏడుకొండలు పూరి గుడిసెలో గ్యాస్ సిలిండర్ పేలడంతో.. గుడిసె పూర్తిగా దగ్ధమవడంతో ఆ పూరి గుడిసెలలో నివసిస్తున్న వారు ఆ సమయంలో లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు తెలిపారు. ఆ గుడిసెలో పేలిన గ్యాస్ సిలిండర్.. 8 గుడిసెలను అగ్నికి ఆహుతి చేసింది.

బాధిత కుటుంబ సభ్యులు వివరిస్తూ.. ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇంటిలోని బట్టలు, వస్తువులు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. ఈ ప్రమాదంలో రెండు బైకులు బీరువాలు ప్లాస్టిక్ సామాగ్రి 20 నుండి 30 వేల రూపాయల నగదు, పూర్తిగా నష్టపోయినట్లు తెలిపారు. దీనితో పాటు, 10 క్వింటాళ్ల బియ్యం, రెండు బైక్లు, రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు, బ్యాంకు పుస్తకాలన్నీ కూడా అగ్నికి ఆహుతయ్యాయి. హెచ్.పీ గ్యాస్ సిలిండర్ గుడిసెలో పేలి పూర్తిగా 8 మంది గుడిసెలు మంటలో ఎగసే పడడంతో స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికీ కాల్ చేయగా తక్షణమే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ.. మొత్తం కూడా కాలిపోయి, కట్టు బట్టలతో మాత్రమే ఉన్నామని, కుటుంబలు తీవ్ర ఆవేదన వ్యక్తం వ్యక్తపరిచారు. ఈ నష్టాన్ని తట్టుకోలేకపోతున్నామని, తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వా అధికారులను కోరారు. దగ్ధమైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు ప్రభుత్వ అధికారులకు తెలియజేశారు. బాధిత కుటుంబం మళ్లీ జీవితాన్ని గాడిలో పెట్టుకోవడానికి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. సమాచారం అందుకున్న మండల తాహసిల్దార్ సుభద్ర ఘటన స్థలానికి చేరుకొని అగ్నికి ఆహుతైన పూరి గుడిసెల బాధితులు పలుగోటి అంకయ్య, తిరుమల శెట్టి శీనయ్య, నక్క ఏడుకొండలు, నక్క నాగరాజు, నక్క రమేష్, గురునాథం శైలజ, కుడుముల వసంత, కుడుముల పోలయ్య, ఆదూరు రవణమ్మ గుడిసెలను పరిశీలించి వారికి సరుకులు అందజేశారు. అనంతరం బాధితులతో మాట్లాడుతూ.. ప్రభుత్వానికి నివేదిక అందజేసి న్యాయం చేస్తానని తహసిల్దార్ సుభద్ర భరోసా కల్పించారు.

# మా ఊరికి.. సంక్రాంతి పండగొచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

సంక్రాంతి అంటారు. అయితే మనకు పన్నెండు రాశులు ఉన్నాయి.ఆ పన్నెండు రాశులలోకి సూర్యుడు ప్రవేశించే క్రమంలో మనకు పన్నెండు సంక్రాంతులు వస్తాయి. సూర్య సంక్రమణం జరిగేటపుడు సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ సంక్రాంతి అంటారు. ఇలా ప్రతి మాసం ఒక సంక్రాంతి ఉంటుంది. సౌరమాన కాలెండరులో ప్రతినెల ఒక సంక్రాంతితో ప్రారంభమవుతుంది నవ్యాంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ప్రముఖంగా జరుపుకుంటారు. ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు బోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో అలాగే మాంసప్రియులకు మంచి కూరలతో, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణం నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేష,వృషభ, మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయణము. కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గరినుండి మొదలై, ఆ తరువాతసింహ, కన్య, తుల, వృశ్చికం, ధనూ రాశులలో కొనసాగినంత కాలము దక్షిణాయణము. మానసికమైన అర్చనకు, ధ్యానానికీ, యోగానికీ, దీక్షలకు, బ్రహ్మచర్యానికి, నియమనిష్టలకు అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయణం. పన్నెండు నెలల సంవత్సర కాలంలో ఆరు నెలల దక్షిణాయణం దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలం ఉత్తరాయణ పుణ్య కాలం. కనుకనే ఉత్తరాయణం వరకూ ఎదురు చూసి ఉత్తరాయణం ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు మహానుభావుడైన భీష్ముడు.

'సంక్రాంతి' లేదా 'సంక్రమణం' అంటే చేరుట అని అర్థం. జయసింహ కల్పద్రుమం అనే గ్రంథంలో 'సంక్రాంతి'ని ఇలా వివరించారు – తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమణేషు సంచరతః సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉత్తరః రాశౌ సంక్రమణ ప్రవేశః సంక్రాంతిః – మేషం మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి. సూర్యుని చలనంలో (రధయాత్రలో) ఘట్టాలు నాలుగు. అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమణాన్ని 'సంక్రాంతి పండుగ'గా వ్యవహరిస్తారు. మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదలవుతుంది. సూర్యుడి చుట్టూ భూమి పరిభ్రమించే మార్పు క్రమంలో తన చుట్టూ తాను కూడా తిరుగుతుంది. అందువలన సూర్యుడు ఆరు నెలలు ఉత్తరం వైపు ఆరు నెలలు దక్షిణం వైపు కనిపిస్తాడు. ఇలా ఉత్తరం వైపు కనిపించే క్రమమే ఉత్తరాయణం అంటారు. దక్షిణం వైపు కనిపించే క్రమం దక్షిణాయణం. మనకు ఒక సంవత్సరం కాలము అయితే దేవుళ్ళకు ఒక రోజు. అయితే ఒక రోజులో పగలు అనేది ఉత్తరాయణం. రాత్రి అనేది దక్షిణాయణం.. ఈ ఉత్తరాయణమనేది అందుకే మనకు అంత ముఖ్యం.. ఈ రోజు కోసమే భీష్ముడు ఎదురుచూసి ఉత్తరాయణ పుణ్య ఘడియలలోనే పరమపదించారు.

### ముఖ్యమైన సంక్రాంతులు..

మకర సంక్రాంతి – సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే రోజును మకర సంక్రాంతి అంటారు. ఇది ఆరు నెలన ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభ దినం. సాంప్రదాయకంగా భారతదేశ కాలెండరు ప్రకారం ప్రతి సంవత్సరం సుమారు జనవరి 14 లేదా జనవరి 15 వ తేదీలలో వస్తుంది. మహా వైషువ సంక్రాంతి – ఇవి రెండు ఋతువుల మధ్య వచ్చే సంధి కాలం. మొదటిది శీతాకాలం, వేసవి కాలం మధ్య వచ్చే సంధి కాల ప్రారంభం – మేష సంక్రాంతి (వసంత ఋతువులో వచ్చేది), వేసవి కాలం, వర్షాకాలముల మధ్య వచ్చే సంధి కాలం – తుల సంక్రాంతి (శరత్ ఋతువులో వచ్చేది). సంవత్సరం మొత్తంలో ఈ రెండు రోజులు కచ్చితంగా పగలు రేయి సమానంగా ఉంటాయి. అంటే సూర్యోదయం, సూర్యాస్తమయాలు దాదాపు ఒకే సమయమున సంభవిస్తాయన్న మాట. ఈ సంక్రాంతి ఒరియా నూతన సంవత్సరంగానూ, బెంగాలీ కాలెండరులో ఆఖరి దినంగానూ నిర్వహిస్తారు. భారతదేశంలోని అనేక ప్రాంతాలలో ఈ రోజును వైశాఖిగా వ్యవహరిస్తారు. విష్ణు పది సంక్రాంతి –సింహ సంక్రాంతి, కుంభ సంక్రాంతి, వృషభ సంక్రాంతి, వృశ్చిక సంక్రాంతి. ధను సంక్రాంతి– చంద్రమాన కాలెండరులో పుష్యమాస మొదటి రోజు దక్షిణాన భూటాన్, నేపాల్ లలో దీనిని వైల్డ్ దుంపలు (తరుల్) తినే పండగగా జరుపుతారు. కర్కాటక సంక్రాంతి – జూలై 16, న సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశిస్తుంది. ఈ దినాన్ని కర్కాటక సంక్రాతిగా వ్యవహరిస్తారు. ఈ దినం ఉత్తరాయణ పుణ్యకాలానికి ఆఖరి దినంగా హిందూ కాలెండరులో వ్యవహరిస్తారు. ఈ రోజు దక్షిణాయణ పుణ్యకాలానికి మొదటి రోజు.

# ఘనంగా కామ్రేడ్ మన్సూర్ భాయ్ 39వ వర్ధంతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా యువజన ఉద్యమ నేత సిపిఎం పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ మన్సూర్ భాయ్ 39వ వర్ధంతి కార్యక్రమం బుధవారం మన్సూర్ భవన్ వేదయపాలెం నందు జరిగింది. ముందుగా మన్సూర్ భాయ్ చిత్రపటానికి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ అహ్మద్ మన్సూర్ బాయ్ సహచర మిత్రులు సిపిఎం నాయకులు కామ్రేడ్ నరసింహారెడ్డి, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, షేక్ షబ్బీర్, సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కట్టా సతీష్, సీనియర్ నాయకులు ఎస్ఎం భాష తదితరులు మాట్లాడుతూ.. అమర జీవి కామ్రేడ్ మన్సూర్ బాయ్ ఆ రోజుల్లో స్కిల్ గేమ్ లకు వ్యతిరేకంగా అలాగే రౌడీయిజానికి వ్యతిరేకంగా యువజన ఉద్యమాన్ని నిర్మించి పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని తెలిపారు. ఈ సందర్భంలోనే ఆయన అంతం అందించాలని సంఘ వ్యతిరేక శక్తులు కుట్రపల్లి ఆయనను హత్య చేశారని తెలిపారు. అలాగే మన్సూర్ బాయ్ నెల్లూరు జిల్లా కోసం చేసిన అనేక పోరాటాలు త్యాగాలను వీరు కొనియాడారు. ఈరోజు సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ గంజాయి మహమ్మారిలకు వ్యతిరేకంగా అలాగే రౌడీయిజం సింగల్ నెంబర్లు ఆటలకు వ్యతిరేకంగా మన్సూర్ భాయ్ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణమూర్తి, గౌస్ పీర్, డి.రాజా, ఆన్సర్, ఖాజావలి, శంషాద్, నజీర్ భాయ్, బుఖారి, షైక్ ఖాజావలి, పుట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంలో భోగి పండుగ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భోగి పండుగను పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని ఫతేఖాన్ పేట అమని గార్డెన్స్, గోమతి నగర్‌లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయం వద్ద భోగి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ కుమారుడు, యువజన నాయకులు నూనె రుషికేష్ యాదవ్ ప్రజలతో కలిసి భోగిమంటలు వేసి పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంప్రదాయాల పరిరక్షణతోపాటు ప్రజలతో నేరుగా మమేకమయ్యే రాజకీయ సంస్కృతిని జనసేన పార్టీ ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా, నిస్వార్థ రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతపై ఉందని, అందుకు యువత ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. భోగిమంటలతో పాతది విడిచి కొత్తదానికి స్వాగతం పలుకుతూ.. ప్రజలకు మంచి పాలన, సమానత్వం, న్యాయం అందించే భవిష్యత్తు జనసేనతోనే సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చంటి (రాజ రాజేశ్వరి దేవి ఆలయ బోర్డు మెంబర్), మహేష్, భరత్, తిరుమల, బోస్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ తరపున లిసింహపురి ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోలాహలంగా సాగుతున్న డివైఎఫ్ఐ ఆటలపోటీలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు అత్యంత కోలాహలంగా సాగుతున్నాయి. ఈపోటీలను మంగళ వారం ప్రారంభించిన విషయం తెల్సిందే. ఆత్మకూరులో గత 40సంవత్సరాలుగా క్రమంతప్పకుండా డివైఎఫ్ఐ నాయకులు వ్యయప్రయాసలతో సంక్రాంతి పండుగల సందర్భంగా నాలుగురోజుల పాటి ఆటలు, క్రీడల పోటీలను నిర్వహిస్తుంటారు. పండుగల సందర్భంగా యువత దురల వాట్లవైపు వెళ్లకుండా మంచి సాంప్రదాయాలను అనుసరించాలన్న లక్ష్యంగా ఈపోటీలను నిర్వహిస్తుంటారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, ఫటిల్ తదితర పోటీలను మంగళవారం నుండి నిర్వహిస్తుండగా బుధవారం కూడా కోలాహలంగా కొనసాగాయి. ఈపోటీలను తిలకించేందుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు రామ్‌గోపాల్ రాగా ఆయనను డివైఎఫ్ఐ నాయకులు ప్రాంగణానికి ఆహ్వానించారు. కనుమపండుగరోజు కూడా పోటీలు జరుగుతాయని, 16వ తేదీ బహుమతీ ప్రధాన కార్యక్రమానికి హాజరు కావాలని, యువతకు సందేశమివ్వాలని వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నందా శ్రీనివాసులు, ఆళ్ళ హజరత్తయ్య, సిఐటియు నాయకుడు కొండమూరి హజరత్తయ్య, జనవిజ్ఞానవేదిక నాయకుడు హెచ్.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగ ప్రజలందరికీ సుఖ శాంతులు కల్పించాలని నెల్లూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ సమన్వయకర్త ఆనం విజయ కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు వారు శుభా కాంక్షలు తెలియజేశారు. ప్రజలు ఆనందోత్సా హాలతో జరుపుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యా లతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, పాడి పంటలు, భోగ భాగ్యాలతో తుల తూగాలని అన్నారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఆ భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## మకర సంక్రాంతి శుభాకాంక్షలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల ప్రజానీకానికి అధికారులకు రైతన్నలకు తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ రైతన్నలకు ధాన్యరాశుల పండుగగా పాడిపంటలతో సమృద్ధిగా వెలసిల్లాలని వ్యవసాయ రంగం దినదిన అభివృద్ధి చెందుతూ రైతన్నలు మూడు పువ్వులు ఆరుకాయలుగా ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో తులతూగాలని మనసారా కోరుకున్నారు కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి పండుగను సంతోషదాయకంగా నిర్వహించుకోవాలన్నారు ప్రజల జీవితాలలో శాంతి సౌఖ్యములు వెలుగులు నింపే పండుగ నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జ్వాలాముఖిఅమ్మవారి ఆలయానికి లక్ష విరాళం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఉత్తర బలిజవీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖిఅమ్మవారి ఆలయానికి కావలికిచెందిన దాతలు ఒక లక్ష రూపాయల విరాళాన్ని బుధవారం అందజేశారు. అమ్మవారి ఆలయం భక్తుల ఆపారవిశ్వాసంతో దినదిన ప్రవర్థమానమవుతుండగా ఇంకా కొంత అభివృద్ధి పనులు జరగాల్సి ఉంది. కావలికి చెందిన దివంగత కొలగాని పెద్దరామయ్య-గౌరమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు కొలగాని పెంచలయ్య-రాజేశ్వరమ్మ దంపతులు ఈ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వారి కుమారుడు కోడళ్ళు కొలగాని హరీష్‌కుమార్-సాయిసుస్మిత, పిల్లలు దేవర్షిత్ సాయి, భవితత్వ్రిక, కొలగాని రవీంద్రనాథ్-సంజన దంపతుల కుమారుడు వేదాంత్‌కౌశిక్‌లు లక్ష రూపాయల మొత్తాన్ని అందజేశారు. దాతలకు ఆలయకమిటీ ప్రతినిధులు ప్రత్యేకధన్యవాదాలు తెలిపి అమ్మవారి కృపాకటాక్షాలు వారికుండాలని ఆకాంక్షించారు. ఈ విరాళం అమ్మవారి ఆలయాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

## రాజరాజేశ్వరి సన్నిధిలో సంక్రాంతి సంబరాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరము దర్గామిట్టలో వేంచేసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు కమీషనరు, దేవదాయశాఖ, విజయవాడ వారి ఆదేశానుసారం సంక్రాంతి సంబరాలు 5 రోజులుపాటు నిర్వహించుట జరుగుచున్నది. 14వ తేదీ బుధవారం భోగి పండుగ నాడు దేవతల వేషధారణ పోటీలు, నృత్య పోటీలు సాయంత్రం నుంచి రాత్రి వరకు నిర్వహించుట జరిగింది. వీరిలో ప్రతిభ కనపరచిన ముగ్గురిని విజేతలుగా నిర్ణయించడం జరిగింది. 5 రోజులలో పోటీలలో గెలిచిన వారికి మొదటి బహుమతి క్రింద 3 వేలు, రెండవ బహుమతి క్రింద రెండు వేలు, మూడవ బహుమతి క్రింద వెయ్యి పారితోషికం ఇవ్వడం జరుగుచున్నది. పై కార్యక్రమాలలో ఆలయ సహాయకమీషనరు, కార్యనిర్వహణాధికారి, దేవస్థాన చైర్మన్ అండ్ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు, వేదపండితులు దేవస్థాన సిబ్బంది ఆధ్వర్యంలో జరిగాయి.

## ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌ను కొనసాగించండి : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పొట్టి పాలెం ములుమూడి, పాత వెల్లంటి, కొత్త వెల్లంటి, దొంతాలి గ్రామాలలో విబిజి రాంజీ చట్టం కాపీలను భోగి మంటలలో వేసి దగ్ధం చేయడం జరిగింది. ఇటీవల పార్లమెంటులో ఉపాధి కార్మికులకు సంబంధించి ఎన్డీఏ ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చట్టాన్ని రద్దుచేసి నూతనంగా సారం లేని విబిజి రాంజీ చట్టా న్ని తీసుకురావడం జరిగిందని దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడటమే గాక ఉపాధి కార్మికులకు తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని కాబట్టి విబిజీ రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే ఎన్ఆర్ఈజీఏ ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అలూరు తిరుపాలు, సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ మండల కమిటీ సభ్యులు అట్లా అనిల్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముత్యాల నాగయ్య, పొదర్తి మస్తానయ్య, ఎస్కే అమీర్ భాష, పొదర్తి నారాయణ, శ్రీపతి వెంకయ్య, శ్రీపతి దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గొబ్బెమ్మల పండుగకు పటిష్ట ఏర్పాట్లు : మంత్రి నారాయణ





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పవిత్రమైన పెన్నానది తీరంలో ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే గొబ్బెమ్మల పండుగ ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగురు నారాయణ బుధవారం అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన భద్రత, వసతి ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గొబ్బెమ్మల పండుగకు సుమారు 15వేల మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గట్టుగానే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్పొరేషన్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, టూరిజం, దేవాదాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. భక్తుల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని మంత్రి స్పష్టం చేశారు. నీటి అంచున పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గొబ్బెమ్మల పండుగ నిర్వహించే ఏటి ప్రాంతంలో స్వయంగా మనిషిని దింపి నీటి లోతును పరిశీలించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రద్దీకి అనుగుణంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అన్ని మౌలిక వసతులను కల్పించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. 'పెన్నానది వద్దన ప్రతీ ఏటా గొబ్బెమ్మ పండుగ నిర్వహించడం మన ఆనవాయితీ అని.. ఈ పండుగకు 15వేల మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు, జాగ్రత్తలు, భద్రతపై అధికారులతో సమీక్ష నిర్వహించాం. ఏటిలో నీటిపాయ ఉన్నందున ఈసారి ఒకపక్కే గొబ్బెమ్మల పండుగకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాము,' అని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్‌తో పాటు నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఆర్డీవో అనూష, డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి, 52వ డివిజన్ కార్పొరేటర్ అస్మా మైనుద్దీన్, స్థానిక టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌వి కండ్రికతో నాలుగుదశాబ్దాల అనుబంధం : మంత్రి ఆనం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలం నూతక్కివారికండ్రిక గ్రామంతో, గ్రామస్థులతో 1985నుండి తనకు, తనకుటుంబానికి అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి విపిఆర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన వాటర్‌ప్లాంటు, ప్రభుత్వం ద్వారా నిర్మించిన సిమెంటురోడ్లకు మంత్రి రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. 1985నుండి ఈ గ్రామానికి తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిధ్యం వహించానని, గుర్తు చేశారు. నలబయ్యేళ్ళుగా తనను గ్రామస్థులు కడుపుతోపెట్టికొని కాపాడుకుంటూ ప్రేమాభిమానాలు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామంతో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. తొలుత తమ కుటుంబానికి చెందిన ఏ.సి.సుబ్బారెడ్డితో ఈగ్రామానికి అనుబంధం ఉందని, అనంతరం తనతండ్రి ఆనం వెంకటరెడ్డిని ఆదరించారని, ఈగ్రామం అప్పట్లో రాపూరు నియోజకవర్గంలో ఉండేదని, అనంతరం వెంకటగిరికి మారిందని, నేడు ఆత్మకూరులో ఉండగా మూడుచోట్లా తాను ఎమ్మెల్యేగా ఈగ్రామానికి ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిధ్యం వహించానని ఆనం పేర్కొన్నారు. ఈగ్రామానికి కండలేరు జలాలను తీసుకొచ్చేందుకు భగీరథప్రయత్నం చేశానని, దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుతో ప్రత్యేకంగా మాట్లాడి కాలువలు త్రవ్వించి నీటి సౌకర్యం కల్పించానన్నారు. ఈగ్రామంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తమ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వాటర్‌ప్లాంటు నిర్మించగా నేడు ప్రారంభించడం గ్రామానికి పూర్ణాహుతి సమర్పించినట్లుగా ఉందని మంత్రి పేర్కొన్నారు. అన్నిగ్రామాలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలన్న లక్ష్యంగా ఎంపి వేమిరెడ్డి స్వంత నిధులతో వాటర్‌ప్లాంట్లు నిర్మిస్తున్నారంటూ ఆయనసేవానిరతిని, ఉదారతను మంత్రి కొనియాడారు. ఈగ్రామానికి ఎల్లవేళలా సహకారమందిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌వికండ్రికలో త్రాగునీటి సమస్య ఉందని తెలుసుకొని వారికి స్వచ్ఛమైన నీటిని అందించాలన్న లక్ష్యంగా తమ ట్రస్ట్ ద్వారా మినరల్‌వాటర్‌ప్లాంటును నిర్మించానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, మండలాధ్యక్షుడు తూమాటి బాలకృష్ణారెడ్డి, సోమశిల ప్రాజెక్టుకమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఎన్‌వికండ్రిక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 200మంది గిరిజన మహిళలకు చీరలు పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** నారికేల్లపల్లి గ్రామంలో స్థానిక అధికార పార్టీ నాయకులు పబ్బారెడ్డి రామచంద్రారెడ్డి తన సొంత నిధులు ఖర్చుపెట్టి సంక్రాంతి పండుగ సందర్భంగా 200 మంది గిరిజన మహిళలకు సేవా కార్యక్రమం నిర్వహిస్తూ చీరలు పంపిణీ చేశారు. సుబ్బారెడ్డి పాలెం, గాదెలవాగు, నారికేల్లపల్లి గ్రామాల్లోని గిరిజన ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని దాత పబ్బారెడ్డి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ హాజరై మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో దాత పబ్బారెడ్డి ఈ కార్యక్రమం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు పేట విజయ శేఖర్, అద్దంకి సురేష్, తాండ్ర అంజయ్య, ఆలపాక బాల కుమార్, నెట్రంబాక శివయ్య, తిన్నెలపూడి వెంకయ్య, రాగాల మస్తానయ్య, రాగాల మహేంద్ర, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో భోగి పండుగ

## ▶ గొబ్బిల్లో గొబ్బిల్లు అంటూ భోగిమంటలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** హిందువుల అతి పెద్ద పండుగ అయినా సంక్రాంతి పండుగలో మొదటి రోజు భోగి పండుగను ఎంతో ఆనంద ఉత్సాహాలతో జరుపుకున్నారు గొబ్బిళ్ళు గొబ్బిళ్ళు అంటూ భోగి మంటలు వేశారు యువత కేరింతలు కొడుతూ వేకువజామునే లేచి భోగి మంటలను పోటాపోటీగా వేశారు. మంట చుట్టూ తిరుగుతూ గొబ్బిల్లో గొబ్బిళ్ళు భోగిమంటల గొబ్బిళ్ళు అంటూ పాటలు పాడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉదయాన్నే తలంటు స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి చిన్నారులకు భోగి పళ్ళు పోసి చిరకాలం చల్లగా వర్ధిల్లాలి అంటూ ఆశీర్వదించారు. భోగి పళ్ళ వలన చిన్నారులకు ఆరోగ్యం ఐశ్వర్యం ఆనందం లభిస్తుందని నమ్మకం భోగి మంటలు వేసేందుకు గత కొద్ది రోజులుగా పోగుచేసిన తాటాకులు ఇంట్లోని పాత వస్తువులు పాత సామాన్లు అక్షింతలు చెరకు ముక్కలు మంటలో వేసి తమ జీవితంలో ఉన్న చెడులను తొలగించి జీవితంలో మంచిని ప్రసాదించమని ఆ భగవంతుని ప్రార్థించుకున్నారు. ఈ సందర్భంగా హరిదాసులు శ్రీహరి నామ సంకీర్తనతో ఊరంతా తిరుగుతూ నగదు బియ్యమును స్వీకరించారు. పలు రకాల బిక్షగాండ్లు గ్రామంలో తిరుగుతూ బిక్షను తీసుకొని వెళ్లారు. ఈ పండుగ కోలాహలం చిన్నారులకు మాత్రమే కాకుండా పెద్దలకు కూడా ఆనందోత్సాహాలను కలిగించింది.

## గురువాయురప్పాన్ గోదా కళ్యాణం



**నెల్లూరు కల్చరల్, మేజర్ న్యూస్ :** నెల్లూరు వేదాయ పాలెంలో వేంచేసీ యున్న శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం నందు బుధవారం ఉదయం ధనుర్మాసం ముగింపు సందర్భంగా గురువాయురప్పాన్ గోదా కళ్యాణం జరుగినది, సాయంత్రం శబరిమలైలో మకర సంక్రాంతి మకర విళ్లకు సందర్భంగా అయ్యప్పకు దేవస్థానంపై మహా కర్పూర జ్యోతి దర్శనం, ఉదయం నుంచి స్వామి అయ్యప్పకు నెయ్య అభిషేకం విశేష పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవస్థానం అధ్యక్షులు గూడల శేష గిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు.

## కొత్తపల్లి నివాసం వద్ద భోగి పండుగ వేడుకలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి గ్రామానికి చెందిన అధికార పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ నివాస గృహం వద్ద బుధవారం భోగి పండుగ వేడుకలు ఆయనతోపాటు కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు కొత్తపల్లి సాయి వెంకట సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి మధుసూదన్ శాస్త్రి, కొత్తపల్లి మహేష్, పంచాగునుల హనుమంతరావు, సాయి పవన్, శిరసన గండ్ల ప్రదీప్, వేమూరి నూతన్, అదే కుటుంబ సభ్యులు ఐకమత్యంతో ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## టీడీపీ కార్యాలయం వద్ద భోగి వేడుకలు



**ముత్తుకూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మదేవి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం భోగి పండుగ వేడుకల కార్యక్రమాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి సాయివెంకట సుబ్రహ్మణ్యం, విష్ణువర్ధన్‌రావు, దాసరి శ్రీనివాసులు, బొబ్బేపల్లి అంకయ్య, కొత్తపల్లి మహేష్ కుమార్, గోపాలయ్య, మారు బోయిన వెంకటరమణయ్య, మేకల శివకుమార్ యాదవ్, పార్టీ కార్యకర్తలు భోగి మంటలు వేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆండాళ్ అమ్మవారి పేట ఉత్సవం






**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు ఉదయం శ్రీ ఆండాళ్ అమ్మవారి పేట ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. తదుపరి 2026 సంక్రాంతి సంబరాలలో భాగంగా 'మన సంస్కృతి సాంప్రదాయం' ప్రతిబింబించే విధంగా సాయంత్రం చిన్నపిల్లలచే దేవతామూర్తుల వేషధారణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.










## సూర్య నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరణ

**జలదంకి, మేజర్‌న్యూస్ :** సమాజంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారధిలా పనిచేయాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. మంగళవారం జలదంకిలో నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సూర్య దినపత్రిక నిరంతరం ప్రజాపక్షాన నిలుస్తూ ప్రజలకు, అధికారులకు, నాయకులకు మధ్య ఒక బలమైన సంధికర్తగా వ్యవహరిస్తోందని కొనియాడారు. ప్రజల గొంతుకను ప్రభుత్వానికి వినిపించడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులిగుంట మధుమోహన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ముచ్చలా మధుసూదన్ రెడ్డి, ఎస్.కె. జానీ, బిజెపి మండల అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి, జలదంకి ఎంపిటిసి కుట్టు బోయిన మాధవరావు యాదవ్, టిడిపి నాయకులు జాజుల శివరామయ్య యాదవ్,




ఉప్పుటూరి సుధీర్ బాబు, పూనూరు భాస్కర్ రెడ్డి, వేల్పుల వేణుగోపాల్, ఏగూరు రఘు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, కంచర్ల వినోద్ నాయుడు, కుంకు వెంకటేశ్వర్లు, మందపల్లి మదన్ యాదవ్, ఉన్నం రవి, కడియాల వినోద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రక్తదాతలు దేవుళ్ళతో సమానం

### నిస్వార్థంగా చేసే దానం రక్తదానం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రక్తదానం అనేది మనం ఇచ్చే రక్తంతో ముగ్గురికి ప్రాణాన్ని పోస్తుందని కాబట్టి రక్తదాతలు దేవుళ్ళతో సమానమని నిస్వార్థంగా చేసే దానం రక్తదానం అని వింజమూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ చైర్మన్ మద్దూరు గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం భోగి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వీరదిమ్మ మనోహర్‌రెడ్డి బుర్ర వంశిరెడ్డిల మిత్రబృందం వంగాల కిషోర్‌రెడ్డి భయపరెడ్డి రామసుబ్బారెడ్డి బయ్యపురెడ్డి వెంకురెడ్డిల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసే సందర్భంలో ఎలాంటి అపోహలు ఉండకూడదని తెలిపారు. కానీ రక్తదానం చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు వహించాలని తెలిపారు. మనం ఇచ్చే రక్తం ముగ్గురికి ప్రాణదానం చేస్తుందని తెలిపారు. భగవంతుడు మనిషిని సృష్టిస్తే ఈ మనిషి మరొక మనిషికి ప్రాణం పోస్తున్నాడని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తాన్ని దానం ఇచ్చినట్లయితే శరీరంలో నూతన రక్తం ఏర్పడుతుందని తద్వారా ఆరోగ్యవంతంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మా కుమారుడు కోడలు కూడా రక్తాన్ని దానం చేశారని తెలిపారు. రక్తాన్ని దానం ఇచ్చేందుకు ఎలాంటి సందేహం వలదన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారు రక్తం చాలని గర్భవతులు రోడ్డు ప్రమాదంలో గాయపడి తీవ్రంగా రక్తాన్ని కోల్పోయిన బాధితులకు రక్తం ఎంతో అవసరం అవుతుందని ఆయన తెలిపారు. అధునాతన సాంకేతిక వైద్య పరిశోధనలు వచ్చినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయం కనిపెట్టలేకపోతున్నారన్నారు. కావున మనం నిస్వార్థంగా ఇచ్చే రక్తదానం ముగ్గురికి ప్రాణదానం చేయవచ్చని ఈ విషయాన్ని అవగాహన చేసుకొని రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ వింజమూరు శాఖ వైస్ చైర్మన్ కెవి రత్నం, సభ్యులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి మద్దూరు రాజగోపాల్‌రెడ్డి తెలుగుదేశం మండల్ కన్వీనర్ గూడా నర్సారెడ్డి కూనల వెంకటేశ్వర్లు యు.వెంకటేశ్వర్లు శివకోటారెడ్డి కృష్ణమూర్తి రక్తదాతలు నోటి మాల్యాద్రి రెడ్డిలు ఉన్నారు.

## గ్రామ దేవత మనుబోలమ్మ గ్రామోత్సవం



**మనుబోలు, మేజర్‌న్యూస్ :** మను బోలులో వెలసియున్న మనుబోలు గ్రామదేవత శ్రీ మనుబోలమ్మకు భోగి పండుగ పునస్కరించుకుని వైభవంగా. సందడిగా గ్రామోత్సవం నిర్వహించారు. అర్చకులు సాయికుమార్ శర్మ మంగళవారం అమ్మ వారికి క్షీర పంచామృత అభిషేకం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏటా భోగి పండుగ సందర్భంగా అమ్మవారి గ్రామోత్సవాన్ని అనాదిగా చేయడం ఆనవాయతి. గ్రామదేవత ఉత్సహంతో భోగి మంటలు వేస్తారు. అమ్మవారు గ్రామోత్సవం చేయడం ఆనవాయతిఅని గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో మనుబోలమ్మను అలంకరణ చేసి ట్రాక్టర్‌పై తీర్చి ప్రత్యేక పూలతో సిద్ధం చేసి ఊరేగించారు. విద్యుత్ దీప కాంతులతో బాణాసంచా మోతలతో మేళ తాళాల మధ్య కోలాటాలతో గ్రామోత్సవాన్ని వైభవంగా ఊరేగించారు. కార్యక్రమానికి ఉభయ దాతలుగా పూల వ్యాపారి గూడూరు పెంచలయ్య జ్యోతి దంపతులు వ్యవహరించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పూజారి సాయి కుమార్ శర్మ అందరికి భోగి సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు.

## స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బుచ్చిరెడ్డిపాలెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం జొన్నవాడలో వేంచేసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నందు భోగి పండుగ సందర్భంగా బుధవారం నాడు శ్రీ స్వామి అమ్మవార్లు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో భక్తులు శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయలు, పండ్లు నివేదించి, హారతులు సమర్పించారు. అనంతరం తీర్థప్రసాదములు స్వీకరించారు.

## 21 నుంచి ఇంటర్ ప్రీ ఫైనల్ పరీక్షలు వచ్చేనెల 17 నుంచి టెన్త్ ప్రీ ఫైనల్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఈనెల 21వ తేదీ నుంచి రెండవ విడత ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే గత ఏడాది డిసెంబర్లో మొదటి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించామని, పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే దృష్టితో మరో మారు ప్రీ ఫైనల్ నిర్వహించాలని అధికారులు ఆదేశించినట్లు తెలియజేశారు. అలాగే మార్చి 16 నుంచి పది పబ్లిక్ జరగున్న నేపథ్యంలో పదో తరగతి విద్యార్థులకు వచ్చేనెల 17 నుంచి 24వ తేదీ వరకు ప్రీ ఫైనల్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారులు తెలిపారు.

## సంక్రాంతికి 2026 భారత్ ట్రస్ట్ డైరీ ఆవిష్కరణ




**కోట, మేజర్‌న్యూస్:** శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి ఉత్సవాలు సందర్భంగా 2026 సంవత్సరం శ్రీ భారత్ ట్రస్ట్ డైరీ నీ ట్రస్ట్ ఛైర్మన్ కె కోటేశ్వర రావు ఆవిష్కరించారు. శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా వికాస కేంద్రాలు ద్వారా అందించే ఉచిత విద్య లక్ష్య సాధనకు ట్రస్ట్ ఉపాధ్యాయులతో పాటు పాటశాల పిల్లల తల్లి తండ్రులు, గ్రామాలలో సేవాభావంతో పనిచేసే ప్రతి ఒక్కరు గ్రామస్తుల సహకారం పొందాలని కోటేశ్వర రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వచ్చే మూడు నెలల ప్రణాలికను ప్రకటించి వాటి అమలుకు కృషి చేయాలని కోరారు. ఏప్రిల్ నుంచి ఎస్సీ, ఎస్టీ,బీసీ ప్రభుత్వ గురుకులపాఠశాలలకు నిర్వహించే అర్హత పరీక్షలు కు నాలుగోవ తరగతి చదువుతున్న విద్యార్థులు చదువులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ట్రస్ట్ ఉపాధ్యాయులను కోటేశ్వర రావు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సేవా ప్రతినిధులు కె.రజిత, టీ.ఇలైక్య, బి అమ్ములు. కె.శ్రీనివాసులు. బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో పారిశుద్ధ్య సిబ్బందికి బట్టలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్‌చే బట్టలు పంపిణీ చేశారు. బుధవారం ఉదయం వైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యులు రామానాయుడు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది సేవలను కొనియాడారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు సానిటరీ సిబ్బంది అందిస్తున్న సేవలు



అభినందనీయమని ట్రస్ట్ కార్యదర్శి రామానాయుడు తెలియజేశారు. ప్రతి సంక్రాంతికి వారికి బట్టలు ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ట్రస్ట్ తరఫున ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల పారిశుద్ధ్య కార్మికులకు, 108 సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజనేని వెంకటేశ్వర్లు నాయుడు, డాక్టర్ ఆల్నల్, బాబు, చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గోదాకృష్ణుల కళ్యాణ మహోత్సవం



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో ధనుర్మాసం భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గోదా కృష్ణుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సాయి క్రిష్ణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత పుట్టం వెంకటేశ్వర్లు రెడ్డి, అనూరాధ, డాక్టర్ సాయి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులు కన్యాదాతలుగా వ్యవహరించారు. వాకాని కళ్యాణ కృష్ణ, వేదాంతం విక్రమ్ వర్ధన్ కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతా చార్యులు, అరసి నరేష్ శర్మ పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు శ్రీరామసేన సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు.

## మోహిత్ రెడ్డిని సన్మానించిన చంద్రగిరి వాలంటరీ విభాగం అధ్యక్షులు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త మోహిత్ రెడ్డిని విద్యార్థి భవన్ గౌరవాధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ వాలంటరీ విభాగం అధ్యక్షులు డాన్ సూరి బుధవారం ఉదయం ఘనంగా సన్మానించారు. సంక్రాంతి పురస్కరించుకొని భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని తాను చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారికి పూజలు చేసి మోహిత్ రెడ్డిని సన్మానించడం జరిగిందని డాన్ సూరి తెలిపారు. ఈ మేరకు ఆయనను ఆయన నివాసంలో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## యువత క్రీడల్లో రాణించాలి: - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** యువత క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామంలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్ర మానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ యువతసందర్భంగా నేటి యువత అవకాశాలను అందిపు చ్చుకొని, సరైన శిక్షణ ద్వారా ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ విజేత, రన్నరప్ జట్లకు కప్, చెక్కులను అందించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, రాష్ట్ర వన్నియకుల కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు వసంత్ కుమార్,




జయచంద్ర నాయుడు, పచ్చయప్ప, గిరి, సాధు దిలీప్, వంశీ, మనోహర్ నాయుడు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుప్పల్లిలో హోరెత్తించిన జల్లికట్టు సంబరాలు

### – పట్టీల కోసం యువకులకు కుస్తీ – పలువురికి స్వల్ప గాయాలు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** భోగి పండుగను పురస్కరించుకుని బుధవారం అనుప్పల్లి లో నిర్వహించిన జల్లికట్టు హోరెత్తించింది పట్టీలు సొంతం చేసుకోవడానికి యువకులు కుస్తీపడ్డారు ఈ క్రమంలో పలువురికి గాయాలయ్యాయి జల్లికట్టు ఉత్సవాల్లో భాగంగా రైతులు ఉదయాన్నే తమ పశువులను అందంగా అలంకరించారు వివిధ దేవతామూర్తులు తమ అభిమాన నాయకులు ఫోటోలను పట్టీలు అతికించి వాటిని పశువులు కొమ్ములు కట్టారు డప్పులు మోగిస్తూ యువకుల మధ్యకు విడిచిపెట్టారు యువకులు పట్టీలు సొంతం చేసుకోవడానికి పోటీపడ్డారు ఈ క్రమంలోనే పలువురికి గాయాలయ్యాయి జల్లికట్టు తిలగించడానికి మండల నుంచే కాక పరిసరాల మండలాల నుంచి భారీ ఎత్తున అనుప్పల్లి గ్రామానికి చేరుకున్నారు జల్లికట్టు తొలగించడానికి వచ్చిన ప్రేక్షకులకు గ్రామస్తులు అన్నదానం చేపట్టారు ఈ కార్యక్రమంలో గ్రామ యువత పెద్దలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చెంబేడులో ఘనంగా ముగ్గులు పోటీలు




**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ఇండోఫిల్ కంపెనీ ఆదేశాలు మేరకు మండలంలోని చెంబేడు గ్రామం నందు వెంకటరమణ ఫెర్టిలైజర్స్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో వారి నివాసం నందు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండోఫిల్ ఏ.ఎఫ్.ఎం అశోక్ కుమార్ మాట్లాడుతూ రైతులకు హృదయ పూర్వకంగా భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం గ్రామంలోని మహిళలు వేసిన ముగ్గులు పలువురుని ఆకట్టుకున్నాయి. ముగ్గులు పోటీల్లో పాల్గొన్న మహిళలకు ఇండోఫిల్ కంపెనీ వారు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు ఒబ్బు వినోద్, కన్నయ్య, కె.వెంకట్రాయులు, ఇండోఫిల్ డీజీఈ సతీష్ కుమార్, డి.జీ.ఓ రామిరెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భోగి మంటలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ లలో భాగంగా బుధవారం భోగి పండుగను మండల ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వేకువజామనే లేచి ఇంటిముందు భోగి మంటలను వేశారు. భోగిమంటల్లో ఇళ్లల్లోని పాత వస్తువులు మంటల్లో వేశారు. మంటల్లో కాచిన నీటిని కుటుంబీకులు స్నానాలు ఆచరించారు. భోగి పండుగ రోజున ఏకాదశి తిథి రావడంతో పలువురు ఉపవాసాలు చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా భోగి మంటలను వేసి పండుగను వైభవంగా జరుపుకున్నారు. భోగి పండుగ చిన్నారులకు స్ఫూర్తినిచ్చింది.



## బిబిజిలో సంక్రాంతి సంబరాలు..

**తిరుపతి, మేజర్ న్యూస్:** ప్రముఖ రియల్ ఎస్టేట్ సమస్త అయినా బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బిబిజి) సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం సంక్రాంతి భోగి పండుగను పురస్కరించుకొని తమ కస్టమర్లకు అదిరిపోయే కానుకలను యాజమాన్యం ప్రకటించారు. ఫ్రీ రిజిస్ట్రేషన్ నుండి ఫ్రీ ప్లాట్ వరకు నిర్వహించిన ప్రత్యేక క్యాంపైన్లో లక్కీ డ్రాను నిర్వహించి విజేతను ప్రకటించారు. తమ వద్ద ప్లాట్లు కొనుగోలు చేసిన కస్టమర్లలో మొదటి వందమంది నుంచి లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేసినట్లు బిబిజి సిఎండి ఎం వి మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ డ్రాలో గెలుపొందిన మీ కిరణ్ అదృష్ట విజేతగా నిలిచారు. కిరణ్ దంపతులకు మల్లికార్జున రెడ్డి చేతులమీదుగా దేవర్లి హిల్స్ కాజా లో 30 లక్షలు విలువ చేసే 133 చదరపు గజాల ప్లాట్‌ను ఉచితంగా అందజేశారు. మిగిలిన 99 మంది కస్టమర్లకు పదివేల విలువ చేసే గిఫ్ట్ లను పంపిణీ చేశారన్నారు. కస్టమర్ల నుంచి వస్తున్న విశేష స్పందన ఆదరణ చూసి బీబీజీ యాజమాన్యం మరిన్ని పండుగ ఆఫర్లను ఈ మూడు రోజులు పాటు ప్రకటించినట్లు చెప్పారు. సిఎండి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పారదర్శకత కస్టమర్ల సంతృప్తికే తమ మొదటి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు వేగంగా అభివృద్ధి చెందుతున్న అమరావతి నేపథ్యంలో సామాన్యులకు కూడా ప్లాటు సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పించడమే బిబిజి లక్ష్యమని చెప్పారు.

## నడవలూరులో కనువిందు చేసిన ముగ్గుల పోటీలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా మండలంలోని నడవలూరు గ్రామంలో బుధవారం ముగ్గుల పోటీలు అట్టహాసంగా జరిగాయి. స్థానిక సర్పంచ్ గణపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ మహిళలు, యువతులు, చిన్నపిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ వీధులన్నీ రంగురంగుల ముగ్గులతో, గొబ్బెమ్మలతో కళకళలాడాయి. చిన్నపిల్లలు వేసిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు పది నిమిషాల పాటు గ్రామస్తులందరూ కలిసి ముగ్గులను పరిశీలించి, విజేతలను ఎంపిక చేశారు. సర్పంచ్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగంగానే ఇటువంటి పోటీలను నిర్వహిస్తున్నామని, గ్రామస్తులందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా భోగిపండుగ సంబరాలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం భోగిపండుగ సంబరాలను అత్యంత ఘనంగా కోలాహలంగా ఆనందోత్సాహాలతో జనాలు జరుపుకున్నారు. హిందువులకు భోగి,సంక్రాంతి,కనుమ పండుగలు అత్యంత ప్రాధాన్యత కలిగినవి కావడంతో తొలిరోజు భోగిపండుగను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుఝామునుండే ఇళ్ళ ముంగిట తాటాకులు, కర్రలు తదితరాలతో పోటాపోటీగా భోగి మంటలు వేశారు. యువత ప్రధానంగా ఒకరికంటే ఒకరి మంట పెద్దదిగా ఉండాలంటూ పోటీపడుతూ మంటలు వేశారు. అందుకోసం ముందురోజు సాయంత్రానికే తాటాకులను ఇళ్ళ వద్దకు చేర్చుకున్నారు. మంటలు వేసిన అనంతరం మహిళలు ఇళ్ళముంగిట రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. అందరూ తలంటుస్నానాలు చేసి నూతనవస్త్రాలు ధరించారు. చిన్నారులకు రేగుపండ్లు, చెరకు, పూలు తదితరాలతో భోగిపళ్ళ స్నానాలు చేయించారు. ఉద్యోగరీత్యా వ్యాపారాల రీత్యా ఇతర ప్రాంతాల్లో ఉన్నవారంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. తొలినాటి భోగిపండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు. ఏడాదికొదపా వచ్చే ఈపండుగను పేద, ధనిక తేడాలేకుండా ఘనంగా జరుపుకుంటుండడం ఆనవాయితీ కాగా ఈదపా కూడా అదేమాదిరిగా ఘనంగా జరుపుకున్నారు. గురువారం సంక్రాంతి,శుక్రవారం కనుమ పండుగలకు అంతా సిద్ధం చేసుకున్నారు.

# విరుపాక్షేశ్వర స్వామికి మంత్రి నారాయణ పూజలు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఈపురు గ్రామంలోని విరూపాక్షేశ్వర స్వామికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ప్రత్యేక పూజ కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. 72 సంవత్సరాలగా ఆయన కుటుంబ సభ్యులు ఆచరిస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ సంక్రాంతి పండుగ సమయంలో ఆలయానికి విచ్చేసి స్వామికి అభిషేకం చేశారు. రాష్ట్ర మంత్రితోపాటు ఆయన కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా స్వామికి ఆయన పట్టు వస్త్రాలు నివేదించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఆలయం అభివృద్ధి పనులకు తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా 45 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తమ పిల్లలు 25 లక్షల



రూపాయలు విరాళంగా ఇవ్వడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలందరూ సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక అధికార పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సందర్భాల్లో ప్రైవేట్ బస్సులు

# అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

### జిల్లా రవాణా శాఖ అధికారి/కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా రవాణా శాఖ అధికారి కొరపాటి మురళీమోహన్ తెలిపారు. గత ఐదు రోజులుగా ఆర్టీ జీఎస్ పర్యవేక్ష ణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభిబస్, రెడ్‌బస్ తదితర యాప్ లు)లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీ లను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలి పారు. ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24/7 హెల్ప్‌లైన్ నెంబర్– 92816 07001ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్‌బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూ లు చేసిన 3 బస్సులపై కేసులు నమోదు చేయటం జరిగిందని అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర మోటార్ వాహన నియమ నిబంధనలను ఉల్లంఘించిన 20బస్సులపై కేసులు నమోదు చేసి రూ. 3లక్షల జరి మానా విధించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధానలక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు.

## కనుల పండువగా గోదా కళ్యాణం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు బుధవారం భోగి పండుగ సందర్భంగా ఉదయం శ్రీ ఆండాళ్ అమ్మవారికి పేట ఉత్సవం జరిగినది. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి, శ్రీ ఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి శ్రీ ఆండాళ్ అమ్మవారికి ప్రాకారోత్సవం, ఎదురుకోలు ఉత్సవం, మాలమార్పు, (శ్రీ ఆండాళ్ రంగనాథ స్వామి వారికి) గోదా కళ్యాణం జరిగినది. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు విచ్చేసి శ్రీ స్వామి వారలను దర్శించుకొన్నారని కార్యనిర్వహణాధికారి ఆళ్ల శ్రీనివాస రెడ్డి తెలిపారు.

## ఘనంగా భోగి పండుగ వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగలో భాగంగా మొదటి రోజు భోగి పండుగ వేడుకలను ఏఎస్ పేట మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుజామున ప్రతి ఇంటి ముంగిట యువత కేరింతలు కొడుతూభోగి మంటలు పోటాపోటీన వేశారు. అలాగే మహిళలు ప్రత్యేకంగా రంగవల్లులు ఏర్పాటు చేసి గొబ్బెమ్మలు పెట్టారు. మండలంలోని ప్రజలు భోగి పండుగను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా భోగి పండుగ వేడుకలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగలో భాగంగా మొదటి రోజు భోగి పండుగ వేడుకలను ఏఎస్ పేట మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుజామున ప్రతి ఇంటి ముంగిట యువత కేరింతలు కొడుతూభోగి మంటలు పోటాపోటీన వేశారు. అలాగే మహిళలు ప్రత్యేకంగా రంగవల్లులు ఏర్పాటు చేసి గొబ్బెమ్మలు పెట్టారు.

## కలెక్టర్‌ను కలిసిన తుడా వైస్ చైర్మన్ గోవిందరావు

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథరిటీ (తుడా) వైస్‌చైర్మన్‌గా తిరుపతి జిల్లా (ఇంచార్జ్) జాయింట్ కలెక్టర్‌గా ఆర్ గోవిందరావు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్ నందు బాధ్యతలు స్వీకరించారు. (ఇంచార్జ్) జాయింట్ కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్టీవో రామ్మోహన్ తాసిల్దార్ నాయక్.

## యువతి వ్యవహారంలో ఇరువర్గాలు మధ్య ఘర్షణ

**కుప్పం, మేజర్‌న్యూస్ :** తమిళనాడుకు చెందిన ఓ యువతి వ్యవహారంలో ఇరు వర్గాలు ఘర్షణ పడిన సంఘటన కుప్పం మండల పరిధిలోని కొత్తచేను గ్రామంలో చోటుచేసుకుంది. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన మేరకు వివరాల ఇలా కుప్పం మండలం కొత్తచేను గ్రామానికి చెందిన మూర్తి తన కుటుంబ సభ్యులతో కలిసి తమిళనాడులోని మాదగడపకు పెళ్లిచూపుల నిమిత్తం వెళ్లారు. మళ్ళీ అక్కడ నుంచి వచ్చేశారు. మూర్తి తమిళనాడు మాదిగడపకు చెందిన యువతిని తన వెంట తీసుకొచ్చేయడంతో ఆ యువతి కుటుంబ సభ్యులు బంధువులు ఆగ్రహించి కొత్తచేనుకు చేరుకొని యువకుడు కుటుంబంపై దాడికి దిగారు. దీంతో రెండు వర్గాలు పరస్పరం దాడులు చేసుకొని కుప్పం పోలీసులను ఆశ్రయించారు.


మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
నాయకులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
టి.వి.యం. కృష్ణ ప్రసాద్
తహసిల్దార్ - నెల్లూరు రూరల్ మండలం
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా


స్వామివారి భక్తులకు, అధికారులకు,
ఆలయ సిబ్బందికి, పాలక మండలి సభ్యులకు,
ప్రజాప్రతినిధులకు, కూటమి నాయకులకు,
అభిమానులకు, మిత్రులకు
మరియు శ్రేయోభిలాషులకు
సంక్రాంతి మరియు కనుమ
శుభాకాంక్షలు
ఇందుపూరు అచ్యుత శంకర్ రెడ్డి
శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్, నరసింహకొండ
నెల్లూరు రూరల్ మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా


నెల్లూరు రూరల్ శాసనసభ్యులు
గౌ॥ శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నగారికి,
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు
శ్రీ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నగారికి,
మండల ప్రజలందరికీ, కూటమి నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి మరియు కనుమ
శుభాకాంక్షలు
వేమిరెడ్డి సురేంద్రరెడ్డి
మాజీ చైర్మన్ శ్రీ వేదగిరి లక్ష్మినరసింహస్వామిదేవస్థానం ట్రస్ట్‌బోర్డు
మరియు దేవరపాలెం ఉపసర్పంచ్
టి.డి.పి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జ్



మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
నాయకులకు, విద్యుత్ ఉద్యోగులకు, విద్యుత్ కార్మికులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
HAPPY Makar Sankranti
కె. కుమార్
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎఇఇ), కావేరి నగర్ సెక్షన్
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా


మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
నాయకులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
గుంజి వేణు
సిఐ- నెల్లూరు రూరల్
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా


జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
నాయకులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
Happy Pongal
ఉయ్యాల ప్రతాప్ రెడ్డి
జిల్లా వైసిపి యువజన విభాగం ఉపాధ్యక్షులు


సంక్రాంతి & కనుమ శుభాకాంక్షలు
మా ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు, వారి తల్లిదండ్రులకు,
అధికారులకు, సిబ్బందికి మరియు మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి, మరియు కనుమ శుభాకాంక్షలు
దుర్గా నర్సింగ్ విద్యాసంస్థలు
GNM/Staff Nurse జనరల్ నర్సింగ్ & మిడ్‌వైఫరి 3Years Course
Qualification: Inter, Any Group MPHW (F) NOS, APOSS Pass
B.Sc., Nurse (Degree Course) బి.ఎస్సీ నర్సింగ్ (డిగ్రీ కోర్స్) 4Years Course
Qualification: Inter Bi.P.C., Voccational with bridge course, NOS, APOSS Pass
Post Basic Nursing 2Years Deploma Course
Qualification: GNM Nursing Pass
B.Sc MLT 4Years Deploma Course
Qualification: Inter Bipc, Voccational with bridge Course, NOS,APOSS Pass
అడ్మిషన్లు జరుగుచున్నవి
Durga Reddy Chavva
Secretary & Correspondent
సెల్ నెం. 94903 97923, 82474 63509.
100% Job Guarantee
వెంకటరమణ కళ్యాణ మండపం వీధి, వేదాయపాలెం, నెల్లూరు - 524004


సంక్రాంతి శుభాకాంక్షలు
వివాహాది శుభకార్యములకు, ఫంక్షన్లకు మరియు
డిన్నర్‌లకు మంచి రుచికరమైన వెజిటేరియన్ వంటకాలు
సకాలములో తయారు చేసి సప్లై చేయబడును.
HAPPY PONGAL
మా కస్టమర్లకు మిత్రులకు శ్రేయోభిలాషులకు
మరియు ఆత్మీయులకు మాహృదయ పూర్వక
సంక్రాంతి శుభాకాంక్షలు
అత్యుత్తమైన విలువలో...
అందరికీ అందుబాటులో...
SS
మీ...
రవి అల్పాహార
శ్రీ సాయి క్యాటరింగ్
అన్నీ హంగులతో
అందరికీ అందుబాటులో..
S.S CONSTRUCTION
ఇరుకళల పరమేశ్వరి దేవస్థానము దగ్గర
మూలాపేట నెల్లూరు.
సెల్ నెం. 9885448779,
9989599143.


మాకస్టమర్లకు, పరిసర ప్రాంత ప్రజలకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు,
ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
మరియు కనుమ
శుభాకాంక్షలు
న్యూ మంజుల స్వీట్స్ & బేకరి
టిఫిన్స్ & కేఫ్
నెల్లూరు రోడ్డు, కెఆర్ఆర్ గార్డెన్స్ ప్రక్కన, పొదలకూరు
9440201014